'రాజ్య సంస్కరణ' ఈ-పేపర్ కోసం ఇక్కడ స్కాన్ చేయండి..

రాజ్య సంస్కరణ

TGBIL/26/A6717 RAJYA SAMSKARANA తెలుగు దినపత్రిక

www.rajyasamskarana.com

'రాజ్య సంస్కరణ' ఈ-పేపర్ కోసం ఇక్కడ స్కాన్ చేయండి..

మేడ్చల్ మల్కాజిగిరి | సంపుటి : 1 | సంచిక : 59 | మంగళవారం | 13.10.2026 | పేజీలు : 8 | వెల రూ. 2

Medchal Malkajgiri | Volume: 1 | Issue: 59 | Tuesday | 13.10.2026 | Pages: 8 | Rate: 2



వివరాలు 3లో..

రోడ్డుపైకి రాహుల్

పోరాటంలో కేంద్రానికి సవాల్

» సీఈసీ తొలగింపుపై అటెన్షన్
» దేశ రాజధాని ఢిల్లీలో టెన్షన్
» వీధుల్లో పోరాటంతో కొత్త ట్విస్ట్
» కాంగ్రెస్ పార్టీకి కొత్త ఫీస్ట్
» జ్ఞానేశ్ చుట్టూ బిగిస్తున్న ఉచ్చు
» సుప్రీం గడపకు చేరిన సర్ చిచ్చు

పార్లమెంటులో గర్జించిన గొంతు ఇప్పుడు వీధుల్లో మార్మోగుతోంది! పోలీసుల అడ్డంకులు.. నిరసనల హోరు.. జాతీయ జెండాలతో ప్రజలకు పిలుపు.. మరోవైపు సుప్రీంకోర్టు గడప తొక్కిన న్యాయపోరాటం! కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ రాజకీయ వ్యూహంలో ఒక్కసారిగా వేగం పెంచారు. ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్ కుమార్ రాజీనామా చేయాలంటూ ఇండియా కూటమి సాగిస్తున్న ఆందోళన దేశ రాజకీయాల్లో కొత్త ప్రకంపనలు సృష్టిస్తోంది. ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్) పేరుతో ఓటర్ల జాబితాల నుంచి పెద్ద సంఖ్యలో పేర్లు తొలగించారన్న ఆరోపణలతో ఎన్నికల సంఘం పనితీరును ప్రతిపక్షం ప్రశ్నిస్తోంది. వీధుల్లో పోరాటం.. న్యాయస్థానంలో పిటిషన్.. ప్రజల్లోకి ప్రజాస్వామ్య పరిరక్షణ నినాదం.. ఇలా మూడు మార్గాల్లో రాహుల్ తన దూకుడు పెంచారు. పోలీసుల నిర్బంధాలు, ప్రతిపక్ష నేతల నిరసనలు, సామాజిక మాధ్యమాల్లో వైరల్ అవుతున్న దృశ్యాలు కాంగ్రెస్ శ్రేణుల్లో కొత్త ఉత్సాహాన్ని నింపుతున్నాయి. అయితే, ఈ పోరాటం మోదీ ప్రభుత్వానికి నిజమైన రాజకీయ సవాలుగా మారుతుందా? లేక ప్రతిపక్షానికే కొత్త చిక్కులు తెస్తుందా? ఇండియా కూటమిలో విభేదాలు, బీజేపీ రాజకీయ వ్యూహాలు ఈ సమరానికి ఎలాంటి మలుపు తిప్పనున్నాయి? అన్నింటికంటే కీలకంగా.. ఓటర్ల హక్కులు, ఎన్నికల సంఘం విశ్వసనీయతపై సుప్రీంకోర్టు విచారణ ఎలాంటి ప్రభావం చూపనుంది? వీధుల్లో మొదలైన ఈ పోరు.. దేశ ప్రజాస్వామ్య రాజకీయాల్లో ఎలాంటి ప్రకంపనలు సృష్టించబోతోంది?

వివరాలు 3లో..



అసలు ఘట్టం నేడే...!

సుప్రీంకోర్టులో రాహుల్ పిటిషన్ విచారణ

ఎస్ఐఆర్‌పై విపక్షాల న్యాయనిరూపణ

ఓటరు జాబితాల ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్) ప్రక్రియలో భారీగా పేర్లు తొలగించడంపై కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ దాఖలు చేసిన పిటిషన్ నేడు సుప్రీంకోర్టు ముందుకు వచ్చే అవకాశం ఉంది. ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్ కుమార్ వ్యవహారశైలిని ప్రశ్నిస్తూ, ఎన్నికల సంఘం నిర్ణయాలపై న్యాయపరమైన జోక్యం కోరుతూ రాహుల్ సహా ఇండియా కూటమి నేతలు ఈ పిటిషన్ దాఖలు చేశారు.

రాహుల్ టెన్ కమాండెంట్స్ సుప్రీం కోర్టుకు సర్ రిపోర్ట్స్

ఓటరు జాబితాల ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్) ప్రక్రియపై స్టే విధించాలని, ఎన్నికల నిర్వహణలో అక్రమాలు జరిగాయన్న ఆరోపణలను పరిశీలించాలని కోరుతూ కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీతో పాటు ఇండియా కూటమి నేతలు సుప్రీంకోర్టును ఆశ్రయించారు. రాహుల్ గాంధీ కోర్టుకు చేరుకోవడానికి ముందే కాంగ్రెస్ న్యాయ బృందం తరఫున న్యాయవాది ఎస్. ప్రసన్న పిటిషన్ దాఖలు చేశారు. సాయంత్రం 4.30 గంటల గడువు ముగిసేలోపు రాహుల్ చేరుకోలేకపోవడంతో ఆయన తరఫున న్యాయవాది ఈ పిటిషన్ వేశారు. సుప్రీంకోర్టు వెబ్‌సైట్‌లో ఈ కేసు 'రాహుల్ గాంధీ వర్సెస్ భారత ఎన్నికల సంఘం' పేరుతో నమోదైంది.

విపక్ష నేతల సంఘీభావం

కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, ప్రియాంకా గాంధీ, సమాజ్‌వాదీ పార్టీ అధినేత అఖిలేశ్ యాదవ్, తృణమూల్ కాంగ్రెస్ అధినేత్రి మమతా బెనర్జీ, ఆర్జేడీ నేత తేజస్వీ యాదవ్ సహా పలువురు ఇండియా కూటమి నాయకులు నిరసన కార్యక్రమంలో పాల్గొన్నారు. అంతకుముందు రోజు రాహుల్ గాంధీని కలవడానికి ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్ నిరాకరించారు. ఈ అంశం న్యాయస్థానం పరిశీలనలో ఉందని పేర్కొన్నారు. అనంతరం విపక్ష నేతలు సంయుక్తంగా సుప్రీంకోర్టును ఆశ్రయించారు. ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్ కుమార్ రాజీనామా చేయాలన్నది విపక్షాల ప్రధాన డిమాండ్లలో ఒకటి.

ప్రజాస్వామ్యం కోసం ఢిల్లీలో మార్చ్



3లో..

ఓటు చోరీ ఆరోపణలపై విపక్షాల టార్చ్

ఢిల్లీలో సోమవారం విపక్షాల నిరసన ఉధృతమైంది. ఎన్నికల సంఘం ప్రధాన కమిషనర్ జ్ఞానేశ్ కుమార్‌పై వచ్చిన ఆరోపణలను ప్రశ్నిస్తూ ఇండియా కూటమి నేతలు 'చలో ఢిల్లీ - మార్చ్ ఫర్ డెమోక్రసీ' పేరుతో భారీ ర్యాలీ నిర్వహించారు. కనాట్ ప్లేస్ నుంచి బారాఖంబా రోడ్ మీదుగా సాగిన ఈ కార్యక్రమంలో వేలాది మంది పాల్గొన్నారు. రాహుల్ గాంధీ, ప్రియాంకా గాంధీ వాద్రా, సమాజ్‌వాదీ పార్టీ అధినేత అఖిలేశ్ యాదవ్, ఆర్జేడీ నేత తేజస్వీ యాదవ్ సహా పలువురు నాయకులు ర్యాలీలో పాల్గొన్నారు. పోలీసులు కొంతదూరంలోనే ర్యాలీని అడ్డుకున్నారు. ఎస్ఐఆర్ ప్రక్రియలో అర్హులైన ఓటర్ల పేర్లు తొలగిస్తున్నారన్న ఆరోపణలతో పాటు, ఎన్నికల సంఘం నిర్ణయాల తీరుపై విపక్షాలు అభ్యంతరాలు వ్యక్తం చేస్తున్నాయి. ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్ కుమార్‌పై చర్యలు తీసుకోవాలని, ఆయన రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తున్నాయి.



2లో..

'జ్ఞానేశ్ గో బ్యాక్' నినాదంతో పోరాటం

- ఓటు హక్కుకై మరో స్వాతంత్య్ర సమరం!
- ఓటు చోరీపై రేవంత్ రెడ్డి తీవ్ర ఆరోపణలు

ఓటు హక్కును కాపాడుకోవడం మరో స్వాతంత్ర్య పోరాటంతో సమానమని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అభివర్ణించారు. ఢిల్లీలోని తెలంగాణ భవన్‌లో సోమవారం 'ఓట్ బచావో.. దేశ్ బచావో' కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ, ప్రధాని నరేంద్ర మోదీ, కేంద్ర హోంమంత్రి అమిత్ షా, ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్ కుమార్‌పై విమర్శలు చేశారు. కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, రాహుల్ గాంధీ, ఇండియా కూటమి నేతల నాయకత్వంలో ఓటు హక్కుల పరిరక్షణ ఉద్యమం సాగుతోందన్నారు. స్వాతంత్ర్య పోరాటంలో 'సైమన్ గో బ్యాక్' నినాదం ప్రజలను ఏకం చేసినట్లే, ఇప్పుడు 'జ్ఞానేశ్ గో బ్యాక్.. ఎస్ఐఆర్ గో బ్యాక్' నినాదాలతో ఉద్యమాన్ని ముందుకు తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు.

జంతర్ మంతర్‌లోకి నో ఎంట్రీ!

దశాబ్దాల నిరసనల వేదికకు తెర
ఇకపై మూడు కొత్త నిరసన వేదికలు

మూసివేతపై విపక్షాల ఆగ్రహం!

నిరసనల వేదిక రద్దుపై విమర్శలు
దేశవ్యాప్త ఉద్యమానికి సీజేపీ వార్నింగ్
ప్రజాస్వామ్యంపై భయంతోనే నిర్ణయమా?

జంతర్ మంతర్ మూసివేతపై నేడు విచారణ!

నిరసనల హక్కుపై ఢిల్లీ హైకోర్టులో పిటిషన్

నక్షత్రాల నుంచి ప్రజల కన్నీళ్ల వరకు

నాడు ఆకాశాన్ని కొలిచిన జంతర్ మంతర్
నేడు ప్రజల గుండె చప్పుడైన పోరాట వేదిక!
కేంద్రం నిర్ణయంతో చరిత్రకు కొత్త మలుపు

(వివరాలు 2లో..)





దేశంలో ధనికులకంటే విదేశీ పేదలే మిన్న!

- ప్రపంచ బ్యాంకు లెక్కల్లో బయటపడిన చేదు నిజం
- భారత్‌లో సంపన్నుల్లోనూ పేదరికపు ఛాయలు!
- ధనిక దేశాల పేదల ఆదాయమే ఎక్కువ
- వరల్డ్ బ్యాంక్ గణాంకాల్లో వెల్లడైన రహస్యం
- భారత్ ఆర్థిక అసమానతలపై వెలుగులోకి వాస్తవాలు
- ప్రపంచ బ్యాంక్ లెక్కల్లో భారత్ పరిస్థితి ఇదే..!

7లో..

భారత్ ప్రపంచ ఆర్థిక శక్తిగా ఎదుగుతోంది.. అంతరిక్షంలో అద్భుతాలు సృష్టిస్తోంది.. డిజిటల్ విప్లవంతో ప్రపంచాన్ని ఆకట్టుకుంటోంది.. లక్షల కోట్ల ఆర్థిక వ్యవస్థగా విస్తరిస్తోంది! కానీ.. ఈ అభివృద్ధి వెలుగుల వెనుక సామాన్యుడి ఆదాయం ఎంత? దేశంలో అత్యంత ధనికులుగా ఉన్న పది శాతం ప్రజల ఆర్థిక స్థాయిని, అమెరికా, కెనడా, జర్మనీ, ఆస్ట్రేలియా వంటి సంపన్న దేశాల్లో అత్యల్ప ఆదాయం కలిగిన పది శాతం ప్రజల స్థాయితో పోలిస్తే.. బయటపడుతున్న వాస్తవాలు విస్మయం కలిగిస్తున్నాయి. ప్రపంచ బ్యాంకు 2026 గణాంకాల ప్రకారం.. భారత్‌లో అత్యున్నత ఆదాయ వర్గానికి సంబంధించిన రోజువారీ తలసరి ఆదాయం లేదా వినియోగ వ్యయ స్థాయి సుమారు 10 డాలర్లు. అదే అమెరికాలో ఆ దేశ అత్యల్ప ఆదాయ వర్గానికి ఈ స్థాయి 25 డాలర్లు! కెనడాలో 31 డాలర్లు!! మరి దేశంలో పేదల పరిస్థితి ఎలా ఉంది? సంపన్న దేశాల పేదలతో పోలిస్తే మన ధనికుల స్థాయి ఎందుకు వెనుకబడింది? ఆర్థిక వృద్ధి ఫలాలు ఎవరి చేతుల్లో కేంద్రీకృతమవుతున్నాయి? పేదరికాన్ని తగ్గిస్తే సరిపోతుందా.. ప్రజల ఆదాయాలు, ఉద్యోగాలు, ఉత్పాదకత పెరగాల్సిందేనా? భారత్ అభివృద్ధి ప్రయాణంలో అసలు లోపం ఎక్కడుంది? ఈ గణాంకాలు దేశానికి అందిస్తున్న హెచ్చరిక ఏమిటి? అభివృద్ధి అంకెలకు, ప్రజల జీవన ప్రమాణాలకు మధ్య ఉన్న అంతరాన్ని తెలుసుకోవాలంటే.. ఈ కథనం చదవాల్సిందే!

రేడియల్ రోడ్ టెండర్లలో రూ.600 కోట్ల నష్టం..!

తక్కువ ధరకు బిడ్ వేసినా అనర్హత ఎందుకు?
మునుగోడు ఎమ్మెల్యే రాజగోపాల్‌రెడ్డి ఆరోపణలు



2లో..

తెలంగాణలో రేడియల్ రోడ్ 2 టెండర్ల వ్యవహారం అధికార కాంగ్రెస్‌లో కలకలం రేపుతోంది. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రభుత్వంపై కాంగ్రెస్ ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి తీవ్ర ఆరోపణలు చేశారు. తన కుమారుడికి చెందిన సంస్థ మూడు ప్యాకేజీలకు ఇతర సంస్థల కంటే దాదాపు రూ.600 కోట్లు తక్కువ ధరకు బిడ్లు దాఖలు చేసినా టెండర్లు దక్కలేదని వెల్లడించారు.



వైసీపీ ఓటమి వెనుక ఏం జరిగింది?

సంక్షేమం చేసినా జగన్ ఓడారు!

ఏపీ ఫలితాలపై కోమటిరెడ్డి ప్రశ్నలు

ఆంధ్రప్రదేశ్ రాజకీయాల్లో 2024 ఎన్నికల ఫలితాలపై తెలంగాణ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి చేసిన వ్యాఖ్యలు ఆసక్తికర చర్చకు దారితీశాయి. ఢిల్లీలో 'ఓటు చోరీ' ఆరోపణలపై కాంగ్రెస్ నిర్వహించిన నిరసనలో పాల్గొన్న ఆయన, మీడియాతో మాట్లాడుతూ "ఆంధ్రప్రదేశ్‌లో జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వం ఎన్నో సంక్షేమ పథకాలు అమలు చేసింది. అయినా ఆయన ఎందుకు ఓడిపోయారు? అక్కడ ఏం జరిగింది? ఇవన్నీ ఆలోచించుకోవాలి" అని వ్యాఖ్యానించారు. (2లో..)

భర్తను కడతేర్చిన భార్య

కుటుంబంలో ఆస్తి చిచ్చు




సిద్దిపేట జిల్లా అక్కన్నపేట మండలం సేవాలాల్ మహారాజ్ తండాలో ఆదివారం జరిగిన ఘటన ఓ కుటుంబాన్ని విషాదంలోకి నెట్టింది. ఆస్తి వివాదం నేపథ్యంలో భర్త బానోతు భగవాన్ (43)ను భార్య మాలోత్ రాజేశ్వరి హత్య చేసింది. భగవాన్ జనగామ జిల్లా నర్మెట్ట మండలం మలకపేట్ తండాకు చెందినవాడు. (వివరాలు 2లో..)



నిరసనలు నా పరిధిలోకి రావు

శాంతిభద్రతలు పోలీసుల బాధ్యత
ఎస్ఐఆర్‌పై ఆందోళనలపై సీజేఐ

ఢిల్లీలో ఎన్నికల సంఘానికి వ్యతిరేకంగా జరుగుతున్న నిరసనలు, ప్రభుత్వం విధించిన ఆంక్షలపై భారత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్ స్పందించారు. "ఇది శాంతిభద్రతలకు సంబంధించిన అంశం. ఇది నా పరిధిలోకి రాదు" అని స్పష్టం చేశారు. సోమవారం ఢిల్లీలో జాతీయ మానవ హక్కుల కమిషన్ 33వ వార్షికోత్సవ కార్యక్రమానికి హాజరైన సందర్భంగా ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. ఓటరు జాబితాల ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్)లో అక్రమాలు జరిగాయన్న ఆరోపణలతో ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్ కుమార్ రాజీనామా చేయాలని ఇటీవల ఢిల్లీలో వరుస నిరసనలు జరుగుతున్నాయి. నిరసనల నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం ఢిల్లీలో 20 వేల మందికి పైగా భద్రతా సిబ్బందిని మోహరించారు. శాంతిభద్రతల నిర్వహణ న్యాయస్థానం పరిపాలనా పరిధిలోని అంశం కాదని స్పష్టం చేశారు. (వివరాలు 2లో..)



ఫార్ములా ఈ కేసులో కేటీఆర్ డిశ్చార్జ్ పిటిషన్

నాంపల్లి కోర్టులో పిటిషన్, ఈ నెల 30న విచారణ

(వివరాలు 2లో..)



రేడియల్ రోడ్ టెండర్లలో రూ.600 కోట్ల నష్టం..!

- తక్కువ ధరకు బిడ్ వేసినా అనర్హత ఎందుకు?
- మునుగోడు ఎమ్మెల్యే రాజగోపాల్‌రెడ్డి ఆరోపణలు

తెలంగాణలో రేడియల్ రోడ్ 2 టెండర్ల వ్యవహారం అధికార కాంగ్రెస్‌లో కలకలం రేపుతోంది. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రభుత్వంపై కాంగ్రెస్ ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి తీవ్ర ఆరోపణలు చేశారు. తన కుమారుడికి చెందిన సంస్థ మూడు ప్యాకేజీలకు ఇతర సంస్థల కంటే దాదాపు రూ.600 కోట్లు తక్కువ ధరకు బిడ్లు దాఖలు చేసినా టెండర్లు దక్కలేదని వెల్లడించారు. అర్హత ప్రమాణాలు నెరవేర్చినప్పటికీ తమ సంస్థను అనర్హంగా ప్రకటించి, బిడ్లను తెరవలేదని ఆరోపించారు. చివరకు మూడు ప్యాకేజీలను ఆంధ్రప్రదేశ్‌కు చెందిన సంస్థలకు కేటాయించారని పేర్కొన్నారు. ఈ వ్యవహారం ఒక సంస్థకు టెండర్ దక్కలేదన్న అంశం మాత్రమే కాదని, రాష్ట్ర ఖజానాపై అదనపు భారం పడే ప్రమాదముందని ఆయన వ్యాఖ్యానించారు.

డమ్మీ బిడ్లు.. కార్యాలయం నుంచి ఒత్తిళ్లు?

టెండర్ల ప్రక్రియలో అక్రమాలు జరిగాయని రాజగోపాల్‌రెడ్డి ఆరోపించారు. కొన్ని సంస్థలతో డమ్మీ బిడ్లు వేయించారని, ఇతర కంపెనీలు పోటీలో పాల్గొనకుండా ముఖ్యమంత్రి కార్యాలయం నుంచి సూచనలు వెళ్లాయని ఆయన పేర్కొన్నారు. తన కుమారుడి సంస్థకు కూడా టెండర్లలో పాల్గొనవద్దంటూ ఒత్తిడి వచ్చినట్లు ఆరోపించారు. "ప్రభుత్వం పారదర్శకంగా టెండర్లు నిర్వహించాలి. రాష్ట్రానికి నష్టం కలిగించే విధానాలను అంగీకరించేది లేదు" అని ఆయన స్పష్టం చేసినట్లు ఓ టీవీ ఛానల్‌తో ఫోన్ సంభాషణలో వెల్లడించారు. ఈ వ్యాఖ్యలు సామాజిక మాధ్యమాల్లోనూ ప్రచారంలోకి వచ్చాయి.

రాహుల్ గాంధీ దృష్టికి తీసుకెళ్తా

ఈ వ్యవహారాన్ని అవసరమైతే కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ దృష్టికి తీసుకెళ్తానని రాజగోపాల్‌రెడ్డి తెలిపారు. ముఖ్యమంత్రి పరిధిలోని ప్రాజెక్టులోనే భారీ అక్రమాలు జరిగాయని ఆయన ఆరోపించారు. మరోవైపు, ఈ టెండర్లపై ఆయన చేసిన వ్యాఖ్యలు రాష్ట్ర కాంగ్రెస్‌లో అంతర్గత విభేదాలపై చర్చకు దారితీశాయి. సోమవారం ఢిల్లీకి వెళ్లిన మంత్రులు, ఎమ్మెల్యేల బృందంతో రాజగోపాల్‌రెడ్డి వెళ్లలేదు. రేడియల్ రోడ్ 2 ప్రాజెక్టులో మూడు ప్యాకేజీల కేటాయింపు, బిడ్ల పరిశీలన, అర్హతల నిర్ధారణపై ప్రభుత్వం స్పష్టత ఇవ్వాల్సిన అవసరం ఉందన్న చర్చ మొదలైంది.

'జ్ఞానేశ్ గో బ్యాక్'

నినాదంతో పోరాటం



- ఓటు హక్కుకై మరో స్వాతంత్య్ర సమరం!
- ఓటు చోరీపై రేవంత్ రెడ్డి తీవ్ర ఆరోపణలు

ఓటు హక్కును కాపాడుకోవడం మరో స్వాతంత్ర్య పోరాటంతో సమానమని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అభివర్ణించారు. ఢిల్లీలోని తెలంగాణ భవన్‌లో సోమవారం 'ఓట్ బచావో.. దేశ్ బచావో' కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ, ప్రధాని నరేంద్ర మోదీ, కేంద్ర హోంమంత్రి అమిత్ షా, ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్ కుమార్‌పై విమర్శలు చేశారు. కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, రాహుల్ గాంధీ, ఇండియా కూటమి నేతల నాయకత్వంలో ఓటు హక్కుల పరిరక్షణ ఉద్యమం సాగుతోందన్నారు. స్వాతంత్ర్య పోరాటంలో 'సైమన్ గో బ్యాక్' నినాదం ప్రజలను ఏకం చేసినట్లే, ఇప్పుడు 'జ్ఞానేశ్ గో బ్యాక్.. ఎస్ఐఆర్ గో బ్యాక్' నినాదాలతో ఉద్యమాన్ని ముందుకు తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు.

ఎస్ఐఆర్ పేరుతో ఓట్ల తొలగింపు?

గతంలో ఓటరు జాబితాల సవరణ ద్వారా అర్హులకు ఓటు హక్కు కల్పించేవారని, ప్రస్తుతం అర్హులైన ఓటర్ల పేర్లు తొలగించే ప్రయత్నం జరుగుతోందని రేవంత్ ఆరోపించారు. ఎస్ఐఆర్‌ను రాజకీయ ప్రయోజనాలకు ఉపయోగించుకుంటున్నారని విమర్శించారు. ఈడీ, సీబీఐ, ఆదాయపు పన్ను శాఖ వంటి దర్యాప్తు సంస్థలతో ప్రత్యర్థులను ఎదుర్కోవడం సాధ్యం కాకపోవడంతో ఓటరు జాబితాల సవరణను ఉపయోగిస్తున్నారని ఆరోపించారు. ఎన్నికల సంఘం స్వతంత్రంగా, నిష్పక్షపాతంగా పనిచేయాలని స్పష్టం చేశారు. కమిషనర్ల నియామక విధానంలో 2023లో చేసిన మార్పులు ప్రభుత్వానికి అనుకూల నిర్ణయాలకు అవకాశం కల్పిస్తున్నాయని విమర్శించారు. దళితులు, గిరిజనులు, వెనుకబడిన వర్గాలు, పేదలు, యువత ఓటు హక్కులను కోల్పోయే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు.

13 కోట్ల ఓట్ల తొలగింపుపై ప్రశ్నలు

దేశంలో 2014లో 81 కోట్ల మంది ఓటర్లు ఉండగా, 2019లో 91 కోట్లు, 2024లో సుమారు 97 కోట్లకు చేరారని రేవంత్ తెలిపారు. 2026 నాటికి 13 కోట్ల ఓట్లు తొలగించారని ఆరోపిస్తూ, ఈ సంఖ్య 20 కోట్లకు చేరే కుట్ర జరుగుతోందని అనుమానం వ్యక్తం చేశారు. జనాభా పెరుగుతున్న సమయంలో ఓటర్ల సంఖ్యలో మార్పులకు కారణాలేమిటో ఎన్నికల సంఘం వెల్లడించాలని డిమాండ్ చేశారు. మోదీ, అమిత్ షా జ్ఞానేశ్ కుమార్‌కు మద్దతు ఇవ్వడంపై వివరణ ఇవ్వాలని కోరారు. నిరసనలను అడ్డుకోవడం, ఢిల్లీలో భారీగా పోలీసులను మోహరించడం ఎందుకని ప్రశ్నించారు. అర్హులైన ఓటర్ల పేర్లు తొలగించకుండా పూర్తి పారదర్శకతతో జాబితాలను సవరించాలని రాష్ట్రపతి, సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి స్పందించాలని విజ్ఞప్తి చేశారు.

ప్రజాస్వామ్య పరిరక్షణకు ఐక్య పోరాటం

పేదలు, దళితులు, గిరిజనులు సహా ప్రతి పౌరుడికి రాజ్యాంగం కల్పించిన సమాన ఓటు హక్కు ఉండాలని రేవంత్ స్పష్టం చేశారు. సంపన్నులు, పేదలు అనే తేడాతో ప్రజలను విభజించి, కొందరిని రెండో తరగతి పౌరులుగా మార్చే ప్రయత్నాలను అడ్డుకోవాలని పిలుపునిచ్చారు. గతంలో డాక్టర్ బీఆర్ అంబేద్కర్ అందరికీ ఓటు హక్కు కల్పించేందుకు కృషి చేశారని గుర్తుచేశారు. ఆ హక్కును కాపాడుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యతని అన్నారు. రాహుల్ గాంధీ ప్రారంభించిన 'ఓట్ చోరీ' ఉద్యమం దేశవ్యాప్తంగా ప్రజాస్వామ్య పరిరక్షణకు ఊపునిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. కాంగ్రెస్, ఇండియా కూటమి ఈ పోరాటాన్ని మరింత ఉధృతం చేస్తాయని ప్రకటించారు. ఈ కార్యక్రమంలో ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, పీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్, మంత్రి వర్గ సభ్యులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఇతర నాయకులు పాల్గొన్నారు.

తాగునీరు బీరకా?

- రైతులకు నీళ్ల కరువు.. లిక్కర్‌కు వరద!
- సింగూరు జలాలపై హరీశ్‌రావు ఆరోపణలు

కాంగ్రెస్ ప్రభుత్వానికి రైతులపై ప్రేమ లేదు.. లిక్కర్‌పై మక్కువ ఎక్కువ అంటూ బీఆర్ఎస్ సీనియర్ నేత, మాజీ మంత్రి హరీశ్‌రావు తీవ్రస్థాయిలో విమర్శించారు. సింగూరు ప్రాజెక్టులో ఉన్న రెండు టీఎంసీల నీటిని తాగునీటి అవసరాలకు వినియోగించకుండా, మద్యం ఫ్యాక్టరీలకు సరఫరా చేస్తున్నారని ఆరోపించారు. రైతులు పంటలను కాపాడుకునేందుకు నీళ్ల కోసం ఎదురుచూస్తుంటే, బీర్ల ఉత్పత్తికి నీటిని ఎలా కేటాయిస్తారని ప్రశ్నించారు. "తాగు, సాగునీటిని బీర్ల తయారీకి పంపిస్తుంటే కేసులు ఎందుకు పెట్టరు?" అని నిలదీశారు. ప్రజల అవసరాల కంటే మద్యం పరిశ్రమలకు ప్రాధాన్యం ఇవ్వడం ప్రభుత్వ వైఖరిని తెలియజేస్తోందని విమర్శించారు.

నీళ్లు తీసుకున్న రైతులపై కేసులా?

జూరాల ప్రాజెక్టులో నీళ్లు కనిపిస్తున్నా పంటలు ఎండిపోతున్నాయని, వాటిని కాపాడుకునేందుకు గేట్లు తెరిచి నీటిని తీసుకున్న 14 మంది రైతులపై నాన్ బెయిలబుల్ కేసులు పెట్టారని హరీశ్‌రావు ఆరోపించారు. దేశానికి అన్నం పెట్టే రైతులు తమ పంటలను రక్షించుకునేందుకు ప్రయత్నిస్తే కేసులు పెట్టడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. "ఏపీలో లేని కరువు తెలంగాణలో ఎందుకు వచ్చింది?" అంటూ ప్రభుత్వాన్ని నిలదీశారు. కృష్ణా, గోదావరి నదులు రాష్ట్రం నుంచి ప్రవహిస్తున్నా, ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నీటిని వదిలేస్తుంటే, ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు



నీటిని ఒడిసిపడుతున్నారని వ్యాఖ్యానించారు. "గురు దక్షిణ చెల్లిస్తున్నావా రేవంత్‌రెడ్డి?" అంటూ రాజకీయ విమర్శలు చేశారు.

కృత్రిమ కరువుకు ప్రభుత్వమే కారణమా?

తెలంగాణలో రైతులు నీటి కొరతతో ఇబ్బందులు పడుతుంటే ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, మంత్రులు గోవా, ఢిల్లీ పర్యటనల్లో తిరుగుతున్నారని హరీశ్‌రావు విమర్శించారు. రైతుల కష్టాలపై ప్రభుత్వానికి బాధ్యత లేదా అని ప్రశ్నించారు. ఇది ప్రకృతి తెచ్చిన కరువు కాదు.. విద్యుత్ ఉత్పత్తి చేయలేక, మోటార్లు నడపలేక రేవంత్‌రెడ్డి ప్రభుత్వం సృష్టించిన కృత్రిమ కరువు అని ఆరోపించారు. సాగునీటి నిర్వహణలో వైఫల్యం, రైతుల సమస్యలపై నిర్లక్ష్యమే ప్రస్తుత పరిస్థితులకు కారణమని పేర్కొన్నారు. సింగూరు జలాల వినియోగం, జూరాల రైతులపై కేసుల వ్యవహారంలో ప్రభుత్వం స్పష్టత ఇవ్వాలని డిమాండ్ చేశారు.

వైసీపీ ఓటమి వెనుక ఏం జరిగింది?

- సంక్షేమం చేసినా జగన్ ఓడారు!
- ఏపీ ఫలితాలపై కోమటిరెడ్డి ప్రశ్నలు

ఆంధ్రప్రదేశ్ రాజకీయాల్లో 2024 ఎన్నికల ఫలితాలపై తెలంగాణ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి చేసిన వ్యాఖ్యలు ఆసక్తికర చర్చకు దారితీశాయి. ఢిల్లీలో 'ఓటు చోరీ' ఆరోపణలపై కాంగ్రెస్ నిర్వహించిన నిరసనలో పాల్గొన్న ఆయన, మీడియాతో మాట్లాడుతూ "ఆంధ్రప్రదేశ్‌లో జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వం ఎన్నో సంక్షేమ పథకాలు అమలు చేసింది. అయినా ఆయన ఎందుకు ఓడిపోయారు? అక్కడ ఏం జరిగింది? ఇవన్నీ ఆలోచించుకోవాలి" అని వ్యాఖ్యానించారు. వైసీపీ ప్రభుత్వ హయాంలో పేదలు, బలహీన వర్గాలు, రైతులకు పలు పథకాల ద్వారా ప్రయోజనాలు అందాయని గుర్తుచేస్తూ, సంక్షేమ పథకాలు అమలు చేసినప్పటికీ ఎన్నికల్లో ఓటమి ఎందుకు ఎదురైందన్న అంశాన్ని పరిశీలించాల్సిన అవసరం ఉందన్నారు.

ఓటరు జాబితాలపై అనుమానాలు

దేశవ్యాప్తంగా ఓటరు జాబితాల సవరణ పేరుతో అర్హులైన ఓటర్ల పేర్లు తొలగిస్తున్నారని కోమటిరెడ్డి ఆరోపించారు. పశ్చిమ బెంగాల్, తమిళనాడు ఎన్నికల పరిణామాలను ప్రస్తావిస్తూ, ఓటర్ల తొలగింపుపై వచ్చిన ఆరోపణలను పరిశీలించాలని కోరారు. "ఆంధ్రాలో జగన్మోహన్‌రెడ్డి ఎందుకు ఓడిపోయారు? అక్కడ కూడా ఇదే జరిగిందా? అన్ని సంక్షేమ కార్యక్రమాలు అమలు చేసిన నాయకుడు ఎలా ఓడిపోయారో ఆలోచించాలి" అని అన్నారు. అయితే, ఆంధ్రప్రదేశ్‌లో వైసీపీ ఓటమికి ఓటరు జాబితాల తొలగింపే కారణమని నిర్ధారించే ఆధారాలను ఆయన ఈ వ్యాఖ్యల్లో వెల్లడించలేదు. 2024 ఎన్నికల్లో వైసీపీ ఓటమికి దారితీసిన రాజకీయ, సామాజిక కారణాలపై చర్చ అవసరమని ఆయన వ్యాఖ్యలు సూచిస్తున్నాయి.

ఎన్నికల సంఘంపై విమర్శలు

ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్ కుమార్ వ్యవహారశైలిపై కోమటిరెడ్డి తీవ్ర విమర్శలు చేశారు. ఎన్నికల కమిషన్‌లో ముగ్గురు సభ్యులు ఉండగా, 14 సమావేశాల్లో పది సార్లు భిన్నాభిప్రాయాలు వ్యక్తమైనట్లు వచ్చిన వార్తలను ప్రస్తావించారు. ఎన్నికల ప్రక్రియలో పారదర్శకత, జవాబుదారీతనం ఉండాలని డిమాండ్ చేశారు. తెలంగాణలోనూ లక్షలాది ఓటర్ల పేర్ల తొలగింపునకు కుట్ర జరుగుతోందని ఆరోపించారు. ఈ ఆరోపణలపై ఎన్నికల సంఘం వివరణ అవసరమని పేర్కొన్నారు. కాగా, ఓటర్ల పేర్ల తొలగింపు ఆరోపణలు నిర్ధారణ



కావాల్సి ఉంది.

దేశవ్యాప్తంగా పోరాటం కొనసాగిస్తాం

జ్ఞానేశ్ కుమార్‌ను పదవి నుంచి తొలగించే వరకు కాంగ్రెస్ శాంతియుత పోరాటం కొనసాగిస్తుందని కోమటిరెడ్డి ప్రకటించారు. ప్రధాని మోదీ, కేంద్ర హోంమంత్రి అమిత్ షా ఈ వ్యవహారంపై స్పందించాలని డిమాండ్ చేశారు. రాష్ట్రపతి ప్రత్యేక అధికారాలను వినియోగించడంతో పాటు పార్లమెంటులోనూ ఈ అంశాన్ని లేవనెత్తాలని కోరారు. రాహుల్ గాంధీ, ప్రియాంకా గాంధీ, మల్లికార్జున ఖర్గే నాయకత్వంలో ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని చెప్పారు. జగన్ ఓటమిపై ఆయన చేసిన వ్యాఖ్యలు ఏపీ రాజకీయాల్లో మరోసారి ఎన్నికల ఫలితాల విశ్లేషణకు తెరతీశాయి. అయితే, వైసీపీ ఓటమికి గల కారణాలను అంచనా వేయాలంటే ఓటర్ల తీర్పుతో పాటు ప్రభుత్వ పనితీరు, స్థానిక రాజకీయ పరిస్థితులు, కూటముల ప్రభావం వంటి అంశాలను కూడా పరిశీలించాల్సి ఉంటుంది.

భర్తను కడతేర్చిన భార్య



కుటుంబంలో ఆస్తి చిచ్చు

భగవాన్ జనగామ జిల్లా నర్మెట్ట మండలం మలకపేట్ తండాకు చెందినవాడు. సుమారు 15 ఏళ్ల క్రితం రాజేశ్వరిని వివాహం చేసుకున్నాడు. ఇద్దరికీ ఇది రెండో వివాహం. రాజేశ్వరికి మొదటి భర్త ద్వారా ఒక కుమార్తె ఉండగా, ఈ దంపతులకు మరో కుమార్తె, కుమారుడు ఉన్నారు. ముగ్గురు పిల్లల భవిష్యత్తుకు సంబంధించిన ఆస్తి అంశమే కుటుంబంలో తరచూ గొడవలకు కారణమైనట్లు తెలుస్తోంది.

ఆస్తి పంపకంపై రగిలిన వివాదం


రాజేశ్వరి మొదటి వివాహం ద్వారా జన్మించిన కుమార్తెకు హనుమకొండలో ఉన్న ఇంటిని ముగ్గురు పిల్లలకు సమానంగా పంచాలని భగవాన్ కోరినట్లు పోలీసుల ప్రాథమిక సమాచారం. ఇందుకు రాజేశ్వరి అంగీకరించకపోవడంతో దంపతుల మధ్య విభేదాలు పెరిగినట్లు తెలుస్తోంది. ఇటీవల రాజేశ్వరి తన పుట్టింటికి వెళ్లింది. ఆదివారం మద్యం మత్తులో అక్కడికి చేరుకున్న భగవాన్ ఆస్తి విషయమై గొడవకు దిగాడు. కత్తితో చంపేస్తానని బెదిరించినట్లు గ్రామస్థులు చెబుతున్నారు. దీంతో ఆగ్రహానికి గురైన రాజేశ్వరి అతడి కళ్లలో కారం పొడి చల్లి, తాడుతో చెట్టుకు కట్టేసి కర్రతో పాటు రాళ్లతో దాడి చేసింది. ఈ దాడిలో భగవాన్ ప్రాణాలు కోల్పోయాడు.

పోలీసులకు లొంగిపోయిన భార్య

భర్త మరణించిన అనంతరం రాజేశ్వరి నేరుగా పోలీస్‌స్టేషన్‌కు వెళ్లి లొంగిపోయింది. పోలీసులు కేసు నమోదు చేసి మృతదేహాన్ని పోస్టుమార్టం కోసం తరలించారు. ఆస్తి వివాదం, కుటుంబ కలహాలు ఈ హత్యకు దారితీశాయా అనే కోణంలో దర్యాప్తు కొనసాగుతోంది. మొదటి భర్త ద్వారా జన్మించిన కుమార్తె పాత్రపై కూడా పోలీసులు విచారణ జరుపుతున్నట్లు సమాచారం. భగవాన్ ఆమెను వేధించేవాడా అనే అంశాన్ని పరిశీలిస్తున్నారు. కుటుంబ ఆస్తి విషయంలో మొదలైన వివాదం చివరకు ఒకరి ప్రాణం తీసి, ముగ్గురు పిల్లల జీవితాలను అనిశ్చితిలోకి నెట్టింది.

ఫార్ములా ఈ కేసులో కేటీఆర్ డిశ్చార్జ్ పిటిషన్

నాంపల్లి కోర్టులో పిటిషన్, ఈ నెల 30న విచారణ



ఫార్ములా ఈ రేసు కేసులో తన పేరును తొలగించాలని కోరుతూ బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సోమవారం నాంపల్లి కోర్టులో డిశ్చార్జ్ పిటిషన్ దాఖలు చేశారు. అవినీతి నిరోధక శాఖ (ఏసీబీ) నమోదు చేసిన కేసు నుంచి తనకు విముక్తి కల్పించాలని న్యాయస్థానాన్ని అభ్యర్థించారు. ఈ పిటిషన్‌పై అక్టోబర్ 30న విచారణ జరగనుంది. గత నెలలోనూ ఇదే కేసు విచారణను ప్రత్యేక ఏసీబీ కోర్టు అక్టోబర్ 30కు వాయిదా వేసింది. కొందరు నిందిత సంస్థల ప్రతినిధులు కోర్టుకు హాజరుకాకపోవడంతో అప్పట్లో వాయిదా నిర్ణయం తీసుకున్నారు.

హైదరాబాద్ రేసు చెల్లింపులపై దర్యాప్తు

గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో 2023లో హైదరాబాద్‌లో నిర్వహించిన ఫార్ములా ఈ రేసు ఏర్పాట్లకు సంబంధించిన చెల్లింపుల్లో అక్రమాలు జరిగాయన్న ఆరోపణలపై ఏసీబీ 2024లో కేటీఆర్‌పై కేసు నమోదు చేసింది. హైదరాబాద్ మెట్రోపాలిటన్ డెవలప్‌మెంట్ అథారిటీ (హెచ్ఎండీఏ) నుంచి లండన్‌కు చెందిన ఫార్ములా ఈ ఆపరేషన్స్ సంస్థకు నిధుల చెల్లింపుల్లో నిబంధనలు పాటించలేదన్నది ప్రధాన ఆరోపణ. ఈ వ్యవహారంపై ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) కూడా మనీలాండరింగ్ నిరోధక చట్టం కింద కేసు నమోదు చేసింది. అయితే, కాంగ్రెస్ ప్రభుత్వం రాజకీయ కక్షతోనే దర్యాప్తు సంస్థలను ప్రతిపక్ష నేతలపై ప్రయోగిస్తోందని బీఆర్ఎస్ ఆరోపిస్తోంది. ఈ కేసులో ఆరోపణలు ఇంకా న్యాయస్థానంలో తేలాల్సి ఉంది.

రేడియల్ రోడ్ టెండర్లపై కేటీఆర్ ప్రశ్నలు

మరోవైపు, తెలంగాణలో రూ.3,296 కోట్ల రేడియల్ రోడ్ 2 ప్రాజెక్టు టెండర్లలో అక్రమాలు జరిగాయని కేటీఆర్ ఆరోపించారు. ఈ మేరకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి బహిరంగ లేఖ రాస్తూ టెండర్లను రద్దు చేసి సమగ్ర విచారణ జరపాలని డిమాండ్ చేశారు. తక్కువ ధరలు కోట్ చేసిన సంస్థలను అనర్హులుగా ప్రకటించడం, అంచనాల కంటే అధిక ధరలకు ప్యాకేజీలు కేటాయించడంపై వివరణ ఇవ్వాలని కోరారు. టెండర్లకు సంబంధించిన పత్రాలన్నింటినీ బహిర్గతం చేయాలని సూచించారు. బుద్వేల్ ఔటర్ రింగ్ రోడ్డు నుంచి కొడంగల్ సమీపంలోని ఎన్‌హెచ్ 167ఎన్ వరకు 81.15 కిలోమీటర్ల గ్రీన్‌ఫీల్డ్ ఎక్స్‌ప్రెస్‌వే నిర్మాణం ఈ ప్రాజెక్టులో భాగం. దీన్ని మూడు ప్యాకేజీలుగా విభజించారు.



అసలు ఘట్టం నేడే!

- సుప్రీంకోర్టులో రాహుల్ పిటిషన్ విచారణ
- ఎస్ఐఆర్‌పై విపక్షాల న్యాయనిరూపణ

ఓటరు జాబితాల ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్) ప్రక్రియలో భారీగా పేర్లు తొలగించడంపై కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ దాఖలు చేసిన పిటిషన్ నేడు సుప్రీంకోర్టు ముందుకు వచ్చే అవకాశం ఉంది. ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్ కుమార్ వ్యవహారశైలిని ప్రశ్నిస్తూ, ఎన్నికల సంఘం నిర్ణయాలపై న్యాయపరమైన జోక్యం కోరుతూ రాహుల్ సహా ఇండియా కూటమి నేతలు ఈ పిటిషన్ దాఖలు చేశారు.

ప్రధాన న్యాయమూర్తి సూచనతో పిటిషన్

రాహుల్ గాంధీ, ప్రియాంకా గాంధీ వాద్రా సహా విపక్ష నేతలు వేలాది మంది కార్యకర్తలతో కలిసి సుప్రీంకోర్టు వరకు ప్రజాస్వామ్య పరిరక్షణ ర్యాలీ నిర్వహించారు. తొలుత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్‌కు వినతిపత్రం అందించాలని భావించారు. అయితే, ఈ అంశం న్యాయస్థానం పరిధిలోకి వస్తుందని, ఇతర కక్షదారుల మాదిరిగానే కోర్టును ఆశ్రయించాలని ఆయన సూచించినట్లు తెలుస్తోంది. దీంతో విపక్ష నేతలు అధికారికంగా పిటిషన్ దాఖలు చేశారు. సోమవారం సాయంత్రంలోగా పిటిషన్ వేస్తే మరుసటి రోజు విచారణకు తీసుకుంటామని ప్రధాన న్యాయమూర్తి తెలిపినట్లు సమాచారం.

పిటిషన్‌లో 11 మంది విపక్ష నేతలు

రాహుల్ గాంధీని ప్రధాన పిటిషనర్‌గా పేర్కొనగా, మరో పది మంది కాంగ్రెస్, ఇండియా కూటమి నేతలు పిటిషన్‌లో భాగస్వాములయ్యారు. వారిలో మల్లికార్జున ఖర్గే, సాగత రాయ్, అఖిలేశ్ యాదవ్, తేజస్వీ యాదవ్, సంజయ్ రౌత్, ఎం.ఏ. బేబీ, డి. రాజా, మహువా మాజి, సుప్రియా సూలే, ఈటీ మహమ్మద్ బషీర్ ఉన్నారు. పిటిషన్‌లోని సాంకేతిక లోపాలను సరిచేసి, మంగళవారం విచారణకు జాబితాలో చేర్చేలా చర్యలు తీసుకోవాలని సుప్రీంకోర్టు రిజిస్ట్రీని ఆదేశించినట్లు కథనం తెలిపింది.

ఎస్ఐఆర్‌పై పెరుగుతున్న వివాదం

మరణించినవారు, ఇతర ప్రాంతాలకు తరలివెళ్లినవారి పేర్లను తొలగించి ఓటరు జాబితాలను సవరించడమే ఎస్ఐఆర్ లక్ష్యమని ఎన్నికల సంఘం చెబుతోంది. అయితే, ఈ ప్రక్రియకు సంబంధించిన కీలక నిర్ణయాలు మిగిలిన ఇద్దరు ఎన్నికల కమిషనర్లకు తెలియజేయకుండానే తీసుకున్నారంటూ ఓ పత్రికలో వచ్చిన కథనం వివాదానికి దారితీసింది. దీంతో ఎన్నికల సంఘం పనితీరుపై విపక్షాలు ప్రశ్నలు లేవనెత్తుతున్నాయి. ఎస్ఐఆర్ పేరుతో అర్హులైన ఓటర్ల పేర్లు తొలగిపోతున్నాయన్న ఆందోళనను కూడా వ్యక్తం చేస్తున్నాయి.

జ్ఞానేశ్ రాజీనామాకు డిమాండ్

ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్ కుమార్ రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ రాహుల్ గాంధీ తన ఆందోళనను తీవ్రతరం చేశారు. ఎన్నికల సంఘం నిర్ణయాలపై వచ్చిన ఆరోపణల నేపథ్యంలో ఆయన బాధ్యత వహించాలని, జరిగిన పరిణామాలపై నిజాలు వెల్లడించాలని రాహుల్ కోరారు. అంతకుముందు ఇదే అంశంపై నిరసనకు ప్రయత్నించిన 'కాక్‌రచ్ జంతా పార్టీ' కార్యకర్తలను ఢిల్లీ పోలీసులు అడ్డుకుని, 3,000 మందికి పైగా మద్దతుదారులను అదుపులోకి తీసుకున్నారని కథనం పేర్కొంది. అనంతరం విపక్షాలు 'ప్రజాస్వామ్యం కోసం మార్చ్' పేరుతో సుప్రీంకోర్టు వరకు ర్యాలీ నిర్వహించాయి.

విచారణపై రాజకీయ వర్గాల్లో ఆసక్తి

ఎస్ఐఆర్ ప్రక్రియ, ఓటర్ల పేర్ల తొలగింపు, ఎన్నికల సంఘం నిర్ణ

రాహుల్ టెన్ కమాండెంట్స్

- సుప్రీం కోర్టుకు సర్ రిపోర్ట్స్
- ఓటరు హక్కు కోసం పోరుబాట

ఓటరు జాబితాల ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్) ప్రక్రియపై స్టే విధించాలని, ఎన్నికల నిర్వహణలో అక్రమాలు జరిగాయన్న ఆరోపణలను పరిశీలించాలని కోరుతూ కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీతో పాటు ఇండియా కూటమి నేతలు సుప్రీంకోర్టును ఆశ్రయించారు. రాహుల్ గాంధీ కోర్టుకు చేరుకోవడానికి ముందే కాంగ్రెస్ న్యాయ బృందం తరఫున న్యాయవాది ఎస్. ప్రసన్న పిటిషన్ దాఖలు చేశారు. సాయంత్రం 4.30 గంటల గడువు ముగిసేలోపు రాహుల్ చేరుకోలేకపోవడంతో ఆయన తరఫున న్యాయవాది ఈ పిటిషన్ వేశారు. సుప్రీంకోర్టు వెబ్‌సైట్‌లో ఈ కేసు 'రాహుల్ గాంధీ వర్సెస్ భారత ఎన్నికల సంఘం' పేరుతో నమోదైంది.



విపక్ష నేతల సంఘీభావం

కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, ప్రియాంకా గాంధీ, సమాజ్‌వాదీ పార్టీ అధినేత అఖిలేశ్ యాదవ్, తృణమూల్ కాంగ్రెస్ అధినేత్రి మమతా బెనర్జీ, ఆర్జేడీ నేత తేజస్వీ యాదవ్ సహా పలువురు ఇండియా కూటమి నాయకులు నిరసన కార్యక్రమంలో పాల్గొన్నారు. అంతకు ముందు రోజు రాహుల్ గాంధీని కలవడానికి ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్ నిరాకరించారు. ఈ అంశం న్యాయస్థానం పరిశీలనలో ఉందని పేర్కొన్నారు. అనంతరం విపక్ష నేతలు సంయుక్తంగా సుప్రీంకోర్టును ఆశ్రయించారు. ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్ కుమార్ రాజీనామా చేయాలన్నది విపక్షాల ప్రధాన డిమాండ్లలో ఒకటి.

పది అంశాలతో న్యాయపోరాటం

ఎస్ఐఆర్ ప్రక్రియతో పాటు ఎన్నికల సంఘం తీసుకున్న నిర్ణయాలపై పది రకాల ఉపశమనాలను కోరుతూ పిటిషన్ దాఖలైంది. రాజ్యాంగబద్ధమైన ఓటు హక్కులను కాపాడటం, ఎన్నికల ప్రక్రియలో పారదర్శకతను పెంచడం ఈ విజ్ఞప్తుల ప్రధాన లక్ష్యం. పిటిషన్‌లోని ముఖ్యమైన అంశాలు ఇవే.

ఎస్ఐఆర్‌కు సంబంధించిన రికార్డులన్నీ సమర్పించాలి

ఎస్ఐఆర్ ప్రారంభానికి సంబంధించిన పూర్తి ఫైళ్లు, ఒప్పందాలు, సమావేశాల వివరాలు, అభ్యంతరాల రికార్డులను ఎన్నికల సంఘం కోర్టుకు సమర్పించేలా ఆదేశించాలని కోరారు. 2025 జూన్ 24న ఎస్ఐఆర్ ప్రారంభించాలని తీసుకున్న నిర్ణయానికి సంబంధించిన ఫైల్ నోటింగ్స్‌తో పాటు ఈసీఐనెట్, ఈఆర్ఓనెట్ వ్యవస్థల యాక్సెస్ లాగ్‌లను కూడా అందించాలని విజ్ఞప్తి చేశారు. రాజ్యాంగంలోని 14, 19, 21 అధికరణాల కింద పౌరుల హక్కుల పరిరక్షణకు ఈ సమాచారం అవసరమని పేర్కొన్నారు.

నిర్ణయాల రాజ్యాంగబద్ధతపై విచారణ

ఎస్ఐఆర్‌పై ఎన్నికల సంఘం తీసుకున్న నిర్ణయాలు రాజ్యాంగంలోని 324వ అధికరణానికి, 2023 నాటి ప్రధాన ఎన్నికల కమిషనర్, ఇతర ఎన్నికల కమిషనర్ల నియామకం, సేవా నిబంధనల చట్టంలోని సెక్షన్ 18కు అనుగుణంగా ఉన్నాయో లేదో పరిశీలించాలని కోరారు. టీఎన్ శేషన్ వర్సెస్ యూనియన్ ఆఫ్ ఇండియా (1995) కేసులో సుప్రీంకోర్టు నిర్దేశించిన సూత్రాలను కూడా పరిగణనలోకి తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. చట్టబద్ధమైన అధికారం లేకుండా తీసుకున్న నిర్ణయాలుంటే వాటిని రద్దు చేయాలని కోరారు.

బాధ్యులైన అధికారులపై చర్యలు

ఓటరు జాబితాల తయారీ, సవరణలో రాజ్యాంగ లేదా చట్ట నిబంధనలు ఉల్లంఘించిన అధికారులు, ఇతర బాధ్యులపై తగిన చర్యలు తీసుకునేలా ఆదేశించాలని పిటిషన్‌లో పేర్కొన్నారు. అవసరమైన చోట ప్రజాప్రాతినిధ్య చట్టం, 1950లోని సెక్షన్ 32 కింద చర్యలు చేపట్టాలని కోరారు.

ఎన్నికల సంఘం నిర్ణయాలకు చట్టబద్ధత

ఎస్ఐఆర్‌కు సంబంధించి దాఖలైన పిటిషన్లు, ఇతర ఫిర్యాదులపై ఎన్నికల సంఘం తగిన నిర్ణయం తీసుకునేలా ఆదేశించాలని విజ్ఞప్తి చేశారు. ప్రతి నిర్ణయం 2023 చట్టంలోని సెక్షన్ 18కు అనుగుణంగా ఉండటంతో పాటు దానికి సంబంధించిన వివరాలు అధికారికంగా నమోదు చేయాలని కోరారు.

ఫారం-6లో నిబంధనల ఉల్లంఘన ఉండకూడదు

కొత్త ఓటరుగా నమోదు చేసుకునేందుకు ఉపయోగించే ఆన్‌లైన్ ఫారం6, ఓటర్ల నమోదు నిబంధనలు, 1960లో నిర్దేశించిన నమూనాకు అనుగుణంగా ఉండాలని పిటిషన్ కోరింది. నిబంధనల్లో పేర్కొన్న విధానాన్ని అనుసరించి చట్టబద్ధంగా సవరణలు చేయకుండా, ఫారంలో మార్పులు చేయకూడదని ఆదేశించాలని విజ్ఞప్తి చేశారు.

స్వతంత్ర కమిటీతో సమగ్ర ఆడిట్

రిటైర్డ్ సుప్రీంకోర్టు న్యాయమూర్తి నేతృత్వంలో సాంకేతిక నిపుణులు, ప్రముఖ పౌరులతో కూడిన స్వతంత్ర కమిటీని ఏర్పాటు చేయాలని కోరారు. ఎస్ఐఆర్ సమయంలో ఓటర్ల పేర్ల తొలగింపు, జాబితాల్లో మార్పులపై విచారణ జరపాలని సూచించారు. ఓటరు డేటాబేస్ వినియోగం, ఈసీఐనెట్, ఈఆర్ఓనెట్ వ్యవస్థల ప్రాప్యతను పరిశీలించాలని కోరారు.

ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాల సాంకేతిక రూపకల్పన, విధానాలు, వినియోగంపై సమీక్షతో పాటు అంతర్జాతీయ ఉత్తమ విధానాలను అధ్యయనం చేయాలని విజ్ఞప్తి చేశారు.

తొలగించిన ఓటర్ల వివరాలు బహిర్గతం చేయాలి

ఎస్ఐఆర్‌లో ఓటరు జాబితాల నుంచి తొలగించిన వ్యక్తుల పేర్లను పోలింగ్ బూత్‌ల వారీగా ప్రచురించేలా ఎన్నికల సంఘాన్ని ఆదేశించాలని కోరారు. ప్రతి పేరు తొలగించడానికి గల కారణాన్ని వెల్లడించడంతో పాటు వయస్సు, లింగం ఆధారంగా వివరాలను వర్గీకరించాలని విజ్ఞప్తి చేశారు. అర్హత ఉన్నప్పటికీ పేర్లు తొలగిపోయినవారు తిరిగి ఓటరు జాబితాలో చేరేందుకు సమర్థవంతమైన విధానాన్ని ఏర్పాటు చేయాలని కోరారు.

నోటీసు లేకుండా ఓటరు పేరు తొలగించవద్దు

చట్ట ప్రకారం నోటీసు ఇవ్వకుండా, సంబంధిత వ్యక్తికి తన వాదన వినిపించే అవకాశం కల్పించకుండా ఓటరు పేరును తొలగించకూడదని ఆదేశించాలని పిటిషన్ కోరింది. ఎన్నికలు జరగనున్న పంజాబ్ సహా ఇతర రాష్ట్రాల్లో అర్హులైన వ్యక్తులు చట్టం నిర్దేశించిన చివరి తేదీ వరకు ఓటరు జాబితాలో పేరు నమోదు చేసుకునేందుకు అవకాశం కల్పించాలని విజ్ఞప్తి చేసింది.

దేశవ్యాప్తంగా ఎస్ఐఆర్‌పై మధ్యంతర స్టే

పిటిషన్‌లో లేవనెత్తిన అంశాలపై సుప్రీంకోర్టు విచారణ జరిపి నిర్ణయం తీసుకునే వరకు దేశవ్యాప్తంగా కొనసాగుతున్న ఎస్ఐఆర్ ప్రక్రియను తాత్కాలికంగా నిలిపివేయాలని కోరారు. అర్హులైన ఓటర్ల హక్కులకు భంగం కలగకుండా చూడటంతో పాటు ఎన్నికల ప్రక్రియపై విశ్వసనీయతను కాపాడేందుకు ఈ చర్య అవసరమని పేర్కొన్నారు.

అవసరమైన ఇతర ఆదేశాలు జారీ చేయాలి

కేసులోని వాస్తవాలు, పరిస్థితులను పరిశీలించి ఎన్నికల ప్రక్రియ సమగ్రతను కాపాడేందుకు సుప్రీంకోర్టు అవసరమైన ఇతర ఆదేశాలు కూడా జారీ చేయాలని పిటిషన్‌లో విజ్ఞప్తి చేశారు. అర్హులైన ప్రతి పౌరుడి ఓటు హక్కును పరిరక్షించడమే తమ ప్రధాన ఉద్దేశమని పేర్కొన్నారు.

ఓటరు జాబితాల చుట్టూ రాజకీయ వేడి

ఎస్ఐఆర్ ప్రక్రియపై న్యాయపరమైన పరిశీలన, ఓటర్ల పేర్ల తొలగింపులో పారదర్శకత, బాధ్యులపై చర్యలు, ఎన్నికల సంఘం నిర్ణయాల చట్టబద్ధత వంటి అంశాలను ఈ పిటిషన్ ముందుకు తెచ్చింది. దేశవ్యాప్తంగా ఎస్ఐఆర్‌ను నిలిపివేయాలన్నది విపక్షాల కీలక విజ్ఞప్తి. అయితే పిటిషన్‌లో కోరిన ఉపశమనాలపై సుప్రీంకోర్టు నిర్ణయం తీసుకోవాల్సి ఉంది. ఓటరు హక్కుల పరిరక్షణతో పాటు ఎన్నికల నిర్వహణపై ప్రజల్లో విశ్వాసాన్ని నిలబెట్టడం ఈ న్యాయపోరాటంలో కీలక అంశాలుగా మారాయి.



నిరసనలు..
నా పరిధిలోకి రావు

- శాంతిభద్రతలు పోలీసుల బాధ్యత
- ఎస్ఐఆర్‌పై ఆందోళనలపై సీజేఐ



ఢిల్లీలో ఎన్నికల సంఘానికి వ్యతిరేకంగా జరుగుతున్న నిరసనలు, ప్రభుత్వం విధించిన ఆంక్షలపై భారత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్ స్పందించారు. "ఇది శాంతి భద్రతలకు సంబంధించిన అంశం. ఇది నా పరిధిలోకి రాదు" అని స్పష్టం చేశారు. సోమవారం ఢిల్లీలో జాతీయ మానవ హక్కుల కమిషన్ 33వ వార్షికోత్సవ కార్యక్రమానికి హాజరైన సందర్భంగా ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. ఓటరు జాబితాల ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్)లో అక్రమాలు జరిగాయన్న ఆరోపణలతో ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్ కుమార్ రాజీనామా చేయాలని ఇటీవల ఢిల్లీలో వరుస నిరసనలు జరుగుతున్నాయి. నిరసనల నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం ఢిల్లీలో 20 వేల మందికి పైగా భద్రతా సిబ్బందిని మోహరించారు. శాంతిభద్రతల నిర్వహణ న్యాయస్థానం పరిపాలనా పరిధిలోని అంశం కాదని స్పష్టం చేశారు.

పిటిషన్‌తో వస్తే విచారణకు సిద్ధం

ఇండియా కూటమి నేతలు తనను కలవాలని కోరడంపై సీజేఐ స్పందిస్తూ, సుప్రీంకోర్టు తలుపులు ప్రతి పౌరుడికీ తెరిచే ఉంటాయని తెలిపారు. అయితే, ఎస్ఐఆర్ వ్యవహారం ఇప్పటికే న్యాయస్థానం పరిశీలనలో ఉన్నందున రాజకీయ నేతలతో ప్రత్యేక సమావేశం నిర్వహించడం సముచితం కాదన్నారు. ఇది అధికార విభజన సూత్రానికి విరుద్ధమవుతుందని కాంగ్రెస్ నేతలు మల్లికార్జున ఖర్గే, రాహుల్ గాంధీలకు రాసిన లేఖలో వివరించారు. రాజ్యాంగంలోని 32వ అధికరణం కింద పౌరుల హక్కులకు సంబంధించిన అంశాలను న్యాయపరంగా పరిశీలించడం సుప్రీంకోర్టు బాధ్యతని పేర్కొన్నారు. వినతిపత్రం ఇచ్చే బదులు అధికారికంగా పిటిషన్ దాఖలు చేయాలని సూచించారు.

మంగళవారం విచారణకు అవకాశం

ఎస్ఐఆర్‌కు సంబంధించిన అంశాలపై అక్టోబర్ 13, 2026న విచారణకు కొన్ని కేసులు జాబితాలో ఉన్నాయని సీజేఐ తన లేఖలో తెలిపారు. సోమవారం ఉదయం 10.30 నుంచి సాయంత్రం 4.30 గంటల మధ్య నేరుగా పిటిషన్ దాఖలు చేయవచ్చని, ప్రత్యామ్నాయంగా ఈఫైలింగ్ ద్వారా ఎప్పుడైనా సమర్పించవచ్చని సూచించారు. చట్టప్రకారం సాధ్యమైనంత త్వరగా విచారణ చేపడతామని హామీ ఇచ్చారు. ఎన్నికల సంఘం నిర్ణయాలపై విపక్షాల అభ్యంతరాలు, ఓటర్ల పేర్ల తొలగింపుపై ఆరోపణలు రాజకీయంగా తీవ్ర చర్చకు దారితీస్తున్న నేపథ్యంలో, ఈ అంశాలపై న్యాయస్థానం తీసుకునే నిర్ణయంపై ఆసక్తి నెలకొంది.

ప్రజాస్వామ్యం కోసం ఢిల్లీలో మార్చ్

- ఓటు చోరీ ఆరోపణలపై విపక్షాల టార్చ్

ఢిల్లీలో సోమవారం విపక్షాల నిరసన ఉధృతమైంది. ఎన్నికల సంఘం ప్రధాన కమిషనర్ జ్ఞానేశ్ కుమార్‌పై వచ్చిన ఆరోపణలను ప్రశ్నిస్తూ ఇండియా కూటమి నేతలు 'చలో ఢిల్లీ - మార్చ్ ఫర్ డెమోక్రసీ' పేరుతో భారీ ర్యాలీ నిర్వహించారు. కనాట్ ప్లేస్ నుంచి బారాఖంబా రోడ్ మీదుగా సాగిన ఈ కార్యక్రమంలో వేలాది మంది పాల్గొన్నారు. రాహుల్ గాంధీ, ప్రియాంకా గాంధీ వాద్రా, సమాజ్‌వాదీ పార్టీ అధినేత అఖిలేశ్ యాదవ్, ఆర్జేడీ నేత తేజస్వీ యాదవ్ సహా పలువురు నాయకులు ర్యాలీలో పాల్గొన్నారు. పోలీసులు కొంతదూరంలోనే ర్యాలీని అడ్డుకున్నారు. ఎస్ఐఆర్ ప్రక్రియలో అర్హులైన ఓటర్ల పేర్లు తొలగిస్తున్నారన్న ఆరోపణలతో పాటు, ఎన్నికల సంఘం నిర్ణయాల తీరుపై విపక్షాలు అభ్యంతరాలు వ్యక్తం చేస్తున్నాయి. ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్ కుమార్‌పై చర్యలు తీసుకోవాలని, ఆయన రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తున్నాయి.

రాజీనామా చేయాలని రాహుల్ డిమాండ్

ర్యాలీకి ముందు కాంగ్రెస్ ప్రధాన కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో రాహుల్ గాంధీ జ్ఞానేశ్ కుమార్ రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. ఎన్నికల సంఘంలో నాయకత్వ మార్పు రావడంతో పాటు, రాజ్యాంగ పరిరక్షణకు చర్యలు తీసుకునే వరకు తమ పోరాటం కొనసాగుతుందని స్పష్టం చేశారు. ఎన్నికల సంఘం నిర్ణయాల వెనుక ఉన్న వాస్తవాలను బయటపెట్టాలని కోరుతూ, ఆరోపణలపై సంబంధిత వివరాలు వెల్లడించాలని జ్ఞానేశ్ కుమార్‌కు సూచించారు. రాజకీయాలకు అతీతంగా ప్రజలు ఈ ఉద్యమానికి మద్దతు ఇవ్వాలని పిలుపునిచ్చారు. బీజేపీలో ఉన్నవారికి కూడా రాజ్యాంగంపై దాడి జరుగుతోందని అనిపిస్తే ఉద్యమంలో పాల్గొనవచ్చని అన్నారు. ప్రజాస్వామ్య సంస్థలపై ప్రజలకు విశ్వాసం కల్పించేందుకు నిరసనలు కొనసాగిస్తామని చెప్పారు.

కమిషనర్ల అభ్యంతరాలపై వివాదం

ఎస్ఐఆర్ నిర్ణయాలపై ఎన్నికల సంఘంలోని మిగిలిన ఇద్దరు కమిషనర్లు సుఖ్‌బీర్ సింగ్ సంధు, వివేక్ జోషి గత పది నెలల్లో కనీసం 14 సార్లు అభ్యంతరాలు నమోదు చేశారని ది ఇండియన్ ఎక్స్‌ప్రెస్ కథనం వెల్లడించింది. వీటిలో అధిక భాగం ఓటరు జాబితాల సవరణకు సంబంధించిన నిర్ణయాలపైనే ఉన్నట్లు పేర్కొంది. ఈ కథనం విపక్షాల విమర్శలకు ప్రధాన ఆధారంగా మారింది. ఎన్నికల సంఘం స్వతంత్రత, నిర్ణయాల పారదర్శకతపై ప్రశ్నలు లేవనెత్తుతున్న విపక్షాలు జ్ఞానేశ్ కుమార్ రాజీనామాను కోరుతున్నాయి. మరోవైపు, ఎస్ఐఆర్ ద్వారా మరణించినవారు, ఇతర ప్రాంతాలకు వెళ్లిపోయినవారి పేర్లను తొలగించి జాబితాలను సవరించడమే లక్ష్యమని ఎన్నికల సంఘం చెబుతోంది. ఈ ఆరోపణలపై తుది నిర్ణయం న్యాయపరమైన పరిశీలనతోనే తేలాల్సి ఉంది.

ప్చ్.. విజయసాయి 'పీచే ముఢ్'!

- ప్రకృతి చికిత్స కోసమంటూ ప్రకటన
- వాయిదా స్టేట్మెంట్‌పై సెటైర్లు

శ్రావణం పోయింది.. దసరా దాటింది.. ఇప్పుడు ప్రకృతి పిలుపు! కొత్త పార్టీ ఎప్పుడొస్తుంది? అసలు వస్తుందా? ప్రకటనలకే పార్టీ పరిమితమా? ఇంతకీ సాయిరెడ్డి పార్టీ ప్రకటన వాయిదా వెనుక అసలేం జరిగింది?

ఆంధ్రప్రదేశ్ రాజకీయాల్లో కొత్త పార్టీ ఏర్పాటు చేస్తానంటూ ప్రకటించిన మాజీ ఎంపీ విజయసాయిరెడ్డి వ్యవహారం ఇప్పుడు ఆసక్తికరంగా మారింది. ముందు శ్రావణ మాసమన్నారు.. ఆ తర్వాత దసరా నాటికి ప్రకటిస్తారన్న అంచనాలు వచ్చాయి.. ఇప్పుడు ప్రకృతి చికిత్స కోసం వెళ్తున్నానంటూ పార్టీ ప్రకటనను వాయిదా వేశారు. దీంతో కొత్త పార్టీ ఏర్పాటుపై మరోసారి సందిగ్ధత నెలకొంది. మంగళవారం నుంచి వారం రోజుల పాటు ఆయుర్వేద చికిత్స తీసుకోనున్నట్లు విజయసాయిరెడ్డి తెలిపారు. స్థానిక సంస్థల ఎన్నికల కోడ్ ముగిసిన తర్వాతే పార్టీ ఆవిర్భావ తేదీని ప్రకటిస్తానని 'ఎక్స్' వేదికగా వెల్లడించారు. దీంతో దసరా సందర్భంగా కీలక ప్రకటన వస్తుందని ఎదురు చూసిన వారికి నిరాశే మిగిలింది.

వైసీపీకి దూరంగా..

ప్రత్యామ్నాయ వేదికపై ప్రకటనలు!

వైసీపీని వీడిన తర్వాత రాష్ట్రంలో ప్రత్యామ్నాయ రాజకీయ వేదికను ఏర్పాటు చేస్తానని విజయసాయిరెడ్డి ప్రకటించారు. విజయవాడ, విశాఖపట్నం, అనంతపురం, తిరుపతి వంటి ప్రాంతాల్లో మీడియా సమావేశాలు నిర్వహించి తన రాజకీయ ఆలోచనలను వివరించారు. కొత్త పార్టీ ద్వారా ప్రజా సమస్యలపై పోరాడతానని చెప్పిన ఆయన.. పార్టీ జెండా, అజెండా, ఆవిర్భావ తేదీపై మాత్రం ఇప్పటివరకు స్పష్టత ఇవ్వలేదు. దీంతో పార్టీ ఏర్పాటు ఎప్పుడు జరుగుతుందన్న చర్చ రాజకీయ వర్గాల్లో కొనసాగుతోంది. ప్రకటనలు వెలువడుతున్నా ఆచరణలో ముందడుగు కనిపించకపోవడంతో ఆయన రాజకీయ ప్రణాళికపై ఆసక్తి పెరుగుతోంది.

పార్టీ వస్తుందా? మరో వాయిదా తప్పదా?

స్థానిక సంస్థల ఎన్నికల కోడ్ ముగిసిన తర్వాత పార్టీ ఆవిర్భావ తేదీని ప్రకటిస్తానని విజయసాయిరెడ్డి స్పష్టం చేశారు. దీంతో కొత్త పార్టీ ప్రకటనకు మరికొంత సమయం పట్టనుంది. అయితే వరుసగా మారుతున్న గడువులు రాజకీయ వర్గాల్లో అనేక ప్రశ్నలకు తావిస్తున్నాయి. నిజంగానే కొత్త పార్టీ ఏర్పాటుకు సన్నాహాలు జరుగుతున్నాయా? లేక ప్రకటన మరింత ఆలస్యమవుతుందా? ఎన్నికల కోడ్, చికిత్సకు వెళ్లడం మినహా వాయిదాకు ఇతర కారణాలున్నాయా? అనే అంశాలపై అధికారిక స్పష్టత లేదు. శ్రావణ మాసం నుంచి దసరా వరకు మారిన అంచనాలు ఇప్పుడు ప్రకృతి పిలుపు దగ్గర ఆగాయి. ఇకనైనా విజయసాయిరెడ్డి పార్టీ రూపంలో ముందుకొస్తారా? లేక మరో కొత్త కారణంతో ప్రకటన వాయిదా పడుతుందా? అన్నదే ఇప్పుడు ప్రధాన ప్రశ్న.

తిరుపతి రూపురేఖలు మార్చే
మహా ప్రణాళిక!

(మొదటి పేజీ తరువాయి..)



రూ.160 కోట్లతో అన్నప్రసాద కేంద్రం, రూ.311 కోట్లతో 4,500 వాహనాలు నిలిపే పార్కింగ్ సముదాయం, రూ.90 కోట్లతో 30 బస్ బేలతో రవాణా టెర్మినల్ ఏర్పాటు చేయనున్నారు.

రహదారులు, ఉద్యోగుల ఇళ్లకు భారీ నిధులు

తిరుపతిలో ట్రాఫిక్ సమస్యలను తగ్గించేందుకు రూ.242 కోట్లతో తొమ్మిది మాస్టర్ ప్లాన్ రహదారులను నిర్మించనున్నారు. సుమారు 20 కిలోమీటర్ల మేర చేపట్టే ఈ పనులు జాతీయ రహదారుల అనుసంధానాన్ని మెరుగుపరచడంతోపాటు తిరుచానూరు ఆలయానికి వెళ్లే భక్తులకు ప్రయాణ సౌకర్యాన్ని పెంచనున్నాయి. టీటీడీ ఉద్యోగుల సంక్షేమానికి 418 ఎకరాల్లో నివాస లేఅవుట్‌ను అభివృద్ధి చేస్తున్నారు. 5,192 మంది ఉద్యోగులకు మౌలిక సదుపాయాల కల్పన కోసం రూ.230 కోట్లు వెచ్చించనున్నారు. అంతర్గత రహదారులు, డ్రైనేజీ, తాగునీరు, విద్యుత్ సదుపాయాలతో పాటు పర్యావరణహిత నెట్ జీరో టౌన్‌షిప్‌గా తీర్చిదిద్దాలని సీఎం సూచించారు. భక్తులకు సమాచారం అందించేందుకు వెంకటాద్రి యాప్‌ను ఆవిష్కరించారు.

క్లారిటీ కోసం కసరత్తు!

- సీట్ల పంపకంపై కూటమి భేటీ

ఆంధ్రప్రదేశ్‌లో రానున్న స్థానిక సంస్థల ఎన్నికలకు సంబంధించి ఎన్డీయే కూటమిలో సీట్ల పంపకం ఇంకా తుది దశకు చేరలేదు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సోమవారం ఉండవల్లిలోని తన నివాసంలో జనసేన నేత నాదెండ్ల మనోహర్, ఏపీ బీజేపీ అధ్యక్షుడు పీవీఎన్ మాధవ్‌తో సమావేశమై ఎన్నికల వ్యూహంపై చర్చించారు. టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాస్, మంత్రి నిమ్మల రామానాయుడుతో జరిగిన సమావేశంలోనూ అభ్యర్థుల ఎంపిక, సీట్ల కేటాయింపుపై చర్చ జరిగింది. ఆయా నియోజకవర్గాలు, స్థానిక ప్రాంతాల్లో అభ్యర్థుల బలాబలాలను పరిగణనలోకి తీసుకుని సీట్లు కేటాయించాలని నేతలు నిర్ణయించినట్లు సమాచారం. జనసేన, బీజేపీ తమకు కావాల్సిన స్థానాల జాబితాలను ఇప్పటికే అందించినట్లు తెలుస్తోంది. ఎన్నికల షెడ్యూల్ త్వరలో వెలువడే అవకాశం ఉండటంతో అభ్యర్థుల ఖరారుపై కూటమి పార్టీలు దృష్టి సారించాయి.

రిజర్వేషన్లపై నేతల అసంతృప్తి

మున్సిపల్ కార్పొరేషన్ల మేయర్లు, మున్సిపాలిటీలు, నగర పంచాయతీల చైర్‌పర్సన్ పదవులకు ప్రభుత్వం రిజర్వేషన్లు ప్రకటించిన నేపథ్యంలో కూటమి నేతలు తమ అభిప్రాయాలను చంద్రబాబు దృష్టికి తీసుకెళ్లారు. రిజర్వేషన్లు ముందుగానే ప్రకటించి ఉంటే అభ్యర్థుల ఎంపిక సులభమయ్యేదని పల్లా శ్రీనివాస్, నిమ్మల రామానాయుడు పేర్కొన్నట్లు సమాచారం. అయితే రిజర్వేషన్ల ఖరారు ప్రత్యేక కమిషన్ పరిధిలో జరిగే ప్రక్రియ అని, అందులో ప్రభుత్వం జోక్యం చేసుకోవడం చట్టవిరుద్ధమవుతుందని చంద్రబాబు స్పష్టం చేసినట్లు తెలుస్తోంది. రిజర్వేషన్ల అంశంపై బీజేపీ అధ్యక్షుడు మాధవ్‌తో చంద్రబాబు మరోసారి సమావేశం కానుండగా, జనసేన అధినేత, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్‌తోనూ టీడీపీ నేతలు చర్చించనున్నారు.

సర్టిఫికెట్ల జారీలో జాప్యం

- నామినేషన్లకు అడ్డంకులొద్దు
- ఎస్ఈసీకి లేళ్ల అప్పిరెడ్డి లేఖ!

ఆంధ్రప్రదేశ్‌లో రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీ చేయాలనుకునే అభ్యర్థులకు కుల ధ్రువీకరణ, నో డ్యూస్/ఎన్ఓసీ సర్టిఫికెట్ల జారీలో ఎదురవుతున్న ఇబ్బందులపై వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్సీ లేళ్ల అప్పిరెడ్డి రాష్ట్ర ఎన్నికల కమిషనర్‌కు మరోసారి లేఖ రాశారు. గతంలో అక్టోబర్ 1, 5 తేదీల్లో రెండు వినతిపత్రాలు సమర్పించినా సమస్యలు పరిష్కారం కాలేదని ఆయన పేర్కొన్నారు. అవసరమైన సర్టిఫికెట్లు సకాలంలో అందకపోతే అర్హులైన అభ్యర్థులు నామినేషన్లు దాఖలు చేయలేక ఎన్నికల్లో పోటీ చేసే అవకాశాన్ని కోల్పోయే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. ఎన్నికల షెడ్యూల్



పీఆర్సీ త్వరగా పూర్తి చేయాలి!

పీఆర్సీ కమిషనర్‌కు సచివాలయ సంఘం విజ్ఞప్తి

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగులకు మెరుగైన వేతనాలు, ఆర్థిక ప్రయోజనాలు కల్పించేలా 12వ వేతన సవరణ సంఘం(పీఆర్సీ) ప్రక్రియను త్వరగా పూర్తి చేయాలని రాష్ట్ర సచివాలయ సంఘం కోరింది. ఈ మేరకు పీఆర్సీ కమిషనర్గా బాధ్యతలు స్వీకరించిన దినేష్ కుమార్‌ను సంఘం ప్రతినిధులు కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఉద్యోగుల వేతన సవరణకు సంబంధించిన పలు అంశాలను ఆయన దృష్టికి తీసుకెళ్లారు.11వ పీఆర్సీతో నష్టంగత ప్రభుత్వ హయాంలో 11వ పీఆర్సీ ద్వారా ప్రకటించిన ఫిట్‌మెంట్ కారణంగా ఉద్యోగులకు గతంలో ప్రకటించిన మధ్యంతర భృతి (ఐఆర్) కంటే తక్కువ ప్రయోజనం లభించిందని సంఘం ప్రతినిధులు పేర్కొన్నారు. దీనివల్ల ఉద్యోగులు ఆర్థికంగా నష్టపోయారని తెలిపారు. 12వ పీఆర్సీలో ఈ అంశాన్ని సమగ్రంగా పరిశీలించి, ఉద్యోగులకు న్యాయం జరిగేలా మెరుగైన ఫిట్‌మెంట్ సిఫారసు చేయాలని కోరారు. ఫిట్‌మెంట్‌తో పాటు అలవెన్సులు, రుణాలు, అడ్వాన్సులు, ప్రోత్సాహకాలను కూడా సమీక్షించాలని విజ్ఞప్తి చేశారు. నివేదిక రూపకల్పనలో జాప్యం లేకుండా నిర్ణీత సమయంలో ప్రక్రియను పూర్తి చేయాలని సచివాలయ సంఘం కోరింది. సంఘం ప్రతినిధులు వెల్లడించిన అంశాలను దినేష్ కుమార్ శ్రద్ధగా విన్నారని, పూర్తి స్థాయిలో బాధ్యతలు స్వీకరించిన తర్వాత ఉద్యోగ సంఘాల ప్రతిపాదనలను పరిశీలిస్తామని సానుకూలంగా స్పందించినట్లు సంఘం తెలిపింది.

ప్రొద్దుటూరు పీఠంపై పోరు!

హాట్ ఫేవరేట్ గా సూర్య ప్రతాప్ రెడ్డి.. రేసులో తోట మహేశ్వర్ రెడ్డి

మున్సిపల్ చైర్మన్ పదవిపై ఆశావహుల గురి



ప్రొద్దుటూరు మున్సిపల్ చైర్మన్ పదవి అన్ రిజర్వుడు కేటగిరీకి కేటాయించడంతో టీడీపీలో రాజకీయ సందడి మొదలైంది. చైర్మన్ పీఠాన్ని దక్కించుకునేందుకు పలువురు నేతలు ప్రయత్నాలు ముమ్మరం చేస్తున్నారు. జనరల్ కేటగిరీలో అవకాశం ఉండటంతో ఆశావహుల సంఖ్య పెరుగుతున్నట్లు తెలుస్తోంది. ఈ క్రమంలో భూమిరెడ్డి సూర్య ప్రతాప్ రెడ్డి పేరు ప్రముఖంగా వినిపిస్తోంది. చదువుకున్న నాయకుడిగా, రాజకీయ వర్గాలతో పరిచయాలు కలిగిన వ్యక్తిగా ఆయనకు గుర్తింపు ఉందని పార్టీ వర్గాలు చెబుతున్నాయి. సేవా కార్యక్రమాలతో పాటు టీడీపీ కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొనడం ఆయనకు కలిసొచ్చే అంశాలుగా భావిస్తున్నారు. బీసీవీఆర్ ట్రావెల్స్ నిర్వహణతో పాటు పట్టణంలోని వివిధ సామాజిక వర్గాలతో ఆయన సంబంధాలు కొనసాగిస్తున్నారు. కార్యకర్తలతో పరిచయాలు, పార్టీ అప్పగించిన బాధ్యతలను నిర్వహించడం తనకు అనుకూలిస్తాయని ఆయన మద్దతుదారులు ఆశిస్తున్నారు. ఈ నేపథ్యంలో ఎమ్మెల్యే నంద్యాల వరదరాజులు రెడ్డి, ఆయన తనయుడు సూర్య ప్రతాప్ రెడ్డి అభ్యర్థిత్వంపై దృష్టి సారించినట్లు ప్రచారం జరుగుతోంది.

మహేశ్వర్ రెడ్డి ప్రయత్నాలతో పెరిగిన పోటీ

మరోవైపు పర్లపాడు మహేశ్వర్ రెడ్డి కూడా చైర్మన్ పదవిపై ఆశలు పెట్టుకున్నట్లు సమాచారం. ఎమ్మెల్యే వరదరాజులు రెడ్డి సన్నిహిత వర్గానికి చెందిన నాయకుడిగా ఆయనకు గుర్తింపు ఉంది. కాంట్రాక్టర్ గా కొనసాగుతున్న మహేశ్వర్ రెడ్డి ప్రత్యక్ష రాజకీయాల్లో తనదైన ముద్ర వేయాలని భావిస్తున్నట్లు స్థానికంగా చర్చ సాగుతోంది. గతంలో వైసీపీ మాజీ ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డిపై ఆయన చేసిన వ్యాఖ్యలు కూడా రాజకీయ వర్గాల్లో ప్రస్తావనకు వస్తున్నాయి. సూర్య ప్రతాప్ రెడ్డి, మహేశ్వర్ రెడ్డి మధ్య ఎవరికి అవకాశం దక్కుతుందన్నది ఇప్పుడు ఆసక్తికరంగా మారింది. వీరితో పాటు మరికొందరు నేతలు కూడా తమ ప్రయత్నాలు సాగిస్తున్నట్లు తెలుస్తోంది. దీంతో టీడీపీలో చైర్మన్ అభ్యర్థి ఎంపికపై ఉత్కంఠ నెలకొంది.

ఎమ్మెల్యే నిర్ణయంపైనే ఆశావహుల చూపు

చైర్మన్ అభ్యర్థి ఎంపికలో పార్టీ పట్ల నిబద్ధత, ప్రజలతో సంబంధాలు, స్థానిక సమస్యలపై అవగాహన, నాయకుల మధ్య సమన్వయం కీలకం కానున్నాయి.

ఆశావహుల సంఖ్య పెరుగుతున్న నేపథ్యంలో అందరినీ సమన్వయం చేయడం పార్టీ నాయకత్వానికి సవాలుగా మారే అవకాశముంది. ముఖ్యంగా ఎమ్మెల్యే వరదరాజులు రెడ్డి ఎవరికి మద్దతు ఇస్తారన్నది ప్రధాన చర్చగా మారింది. సూర్య ప్రతాప్ రెడ్డి పేరు ముందంజలో వినిపిస్తున్నా, మహేశ్వర్ రెడ్డి పోటీతో సమీకరణాలు మారే అవకాశాలున్నాయి. అయితే ఇప్పటివరకు అభ్యర్థి ఎంపికపై అధికారిక ప్రకటన వెలువడలేదు. తుది నిర్ణయం పార్టీ నాయకత్వం తీసుకోవాల్సి ఉంది. ఎవరికి టికెట్ దక్కినా, మిగిలిన ఆశావహులను కలుపుకొని వెళ్లడం, పార్టీ ఐక్యతను కాపాడటం ప్రొద్దుటూరు టీడీపీకి కీలకం కానుంది.

దసరా తర్వాతే ఎగ్జిబిషన్ ఏర్పాటు



ప్రొద్దుటూరు: ఎగ్జిబిషన్ నిర్వహణపై ప్రజలు అనవసర అపోహలకు గురికావద్దని వాల్మీకి కార్పొరేషన్ డైరెక్టర్ నల్లబోతుల నాగరాజు కోరారు. సోమవారం నెహ్రూ రోడ్డులోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, ఎగ్జిబిషన్ మున్సిపాలిటీకి ఆదాయాన్ని సమకూర్చడంతో పాటు ప్రజలకు వినోదాన్ని అందిస్తుందని తెలిపారు. ఎగ్జిబిషన్ ఏర్పాటుపై మున్సిపల్ కమిషనర్ తూతిక శ్రీనివాస విశ్వనాథ్ ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లారని వెల్లడించారు. దీనిపై స్పందించిన అధికారులు పంచాయతీ పరిధిలో దసరా పండుగ అనంతరం ఎగ్జిబిషన్ ఏర్పాటు చేయాలని సూచించినట్లు వివరించారు. ఈ నేపథ్యంలో నిర్వహణపై వస్తున్న ప్రచారాలను నమ్మకుండా వాస్తవాలను తెలుసుకోవాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఎగ్జిబిషన్ ద్వారా స్థానిక సంస్థకు ఆదాయం రావడంతో పాటు కుటుంబాలతో కలిసి ప్రజలు వినోదాన్ని ఆస్వాదించే అవకాశం ఉంటుందని పేర్కొన్నారు. ఈ సమావేశంలో టీడీపీ పట్టణ ఉపాధ్యక్షుడు ఖలీల్ భాష, పార్టీ నాయకుడు తలారి రమేష్ పాల్గొన్నారు.

అనుభవాలకు అక్షరరూపం ఇవ్వాలి




విశాఖపట్నం: సమాచార పౌర సంబంధాల శాఖలో ఉద్యోగులు అందించిన సేవలు, సంపాదించిన అనుభవాలు భవిష్యత్తు తరాలకు మార్గదర్శకంగా నిలుస్తాయని ఆ శాఖ విశ్రాంత ఉద్యోగుల సంఘం గౌరవాధ్యక్షుడు, రిటైర్డ్ అదనపు సంచాలకుడు ఎ.ఎల్. కిష్ణత్ కుమార్ తెలిపారు. ఆదివారం ద్వారకానగర్ పెన్షనర్స్ భవనంలో జరిగిన ప్రాంతీయ సమావేశంలో ఆయన జ్యోతి ప్రజ్వలన చేసి మాట్లాడారు. సాంకేతిక మార్పులకు అనుగుణంగా కొత్త తరానికి శిక్షణ అందించడంతో పాటు, సీనియర్ ఉద్యోగుల అనుభవాలను సమాజానికి ఉపయోగపడేలా భద్రపరచాలని సూచించారు. ఇందులో భాగంగా సీనియర్ ఉద్యోగులు కె.రాజబాబు, పి.గోవింద రావు, ఆర్. త్యాగరాజు, శిష్టా నాగేశ్వరరావు తదితరుల అనుభవాలతో ప్రత్యేక సావనీర్ రూపొందించాలని కోరారు. సమావేశంలో రాష్ట్ర అధ్యక్షుడు కె. జయరావు వార్షిక నివేదికను ప్రవేశపెట్టగా, ప్రాంతీయ ప్రతినిధులు పెన్షనర్ల సమస్యలు, పరిష్కార చర్యలను వివరించారు. సావనీర్ ప్రచురణ, నిధుల వినియోగం, సభ్యత్వ రుసుములు, భవిష్యత్ సంక్షేమ కార్యక్రమాలపై సభ్యులు చర్చించి పలు తీర్మానాలు చేశారు. ఇటీవల పదవీ విరమణ చేసిన ఉద్యోగులను సంఘంలోకి ఆహ్వానించి సత్కరించారు. 70 ఏళ్లు దాటిన సీనియర్ విశ్రాంత ఉద్యోగులకు శాలువాలు, జ్ఞాపికలు అందజేశారు. సమాచార శాఖలో పనిచేసిన వారి అనుభవాలను భావితరాలకు అందించడంతో పాటు మరిన్ని సేవా కార్యక్రమాలు చేపట్టాలని ఏకగ్రీవంగా నిర్ణయించారు. సమావేశంలో జనరల్ సెక్రటరీ పి. వెంకటప్పారావు, జేడీ కె. సదారావు, డిప్యూటీ డైరెక్టర్ డి. రమేష్ తదితరులు పాల్గొన్నారు.

విధుల్లో నిర్లక్ష్యం.. ఇద్దరు కార్యదర్శులపై సస్పెన్షన్ వేటు!



గుంటూరు నగరపాలక సంస్థలో విధుల పట్ల నిర్లక్ష్యం వహించిన ఇద్దరు వార్డు అడ్మిన్ కార్యదర్శులపై కమిషనర్ కె. మయూర్ అశోక్ సస్పెన్షన్ వేటు వేశారు. ఆస్తిపన్నుకు సంబంధించిన పౌర సేవలను నిర్ణీత గడువులోగా పరిష్కరించకుండా 161 దరఖాస్తులను పెండింగ్‌లో ఉంచినట్లు అధికారులు గుర్తించారు. ఆటోనగర్02 వార్డు సచివాలయ కార్యదర్శి డి. పద్మావతి 103 దరఖాస్తులు, కొండవారివీధి03 కార్యదర్శి కె. సుందర్ సింగ్ 58 దరఖాస్తులను పరిష్కరించలేదని తేలింది. దీనిపై జారీ చేసిన షోకాజ్ నోటీసులకు వారు ఇచ్చిన వివరణలు సంతృప్తికరంగా లేకపోవడంతో ఏపీ సివిల్ సర్వీసెస్ నిబంధనలు, 1991లోని రూల్ 8(1) ప్రకారం చర్యలు తీసుకున్నారు. సస్పెన్షన్ కాలంలో గుంటూరు హెడ్ క్వార్టర్స్ విడిచి వెళ్లరాదని ఆదేశించారు. ప్రజలకు ప్రభుత్వ సేవలను పారదర్శకంగా, సకాలంలో అందించాలని కమిషనర్ స్పష్టం చేశారు. సేవల్లో జాప్యం చేసే సిబ్బందిపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.

ప్రజాభిప్రాయాల్లో ప్రొద్దుటూరుకు అగ్రస్థానం



ప్రొద్దుటూరు: మున్సిపాలిటీ ప్రజా సేవల్లో ...మిషనర్‌తో ...పరిష్కరిస్తు ...పనిచేస్తూ, ...ద్దుతామని

ఎరువుల డీలర్లకు డీఏఈఎస్ఐ శిక్షణ

మహబూబాబాద్, సెప్టెంబర్ 19 (రాజ్య సంస్కరణ ప్రతినిధి): డీఏఈఎస్ఐ (డిప్లొమా ఇన్ అగ్రికల్చర్ ఎక్స్‌టెన్షన్ సర్వీసెస్ ఫర్ ఇన్‌పుట్ డీలర్స్) శిక్షణ తరగతిని మహబూబాబాద్ జిల్లా వ్యవసాయ శాఖ అధికారి విజయ్‌చంద్ర శుక్రవారం సందర్శించారు. ఈ సందర్భంగా డీఏఈఎస్ఐ కార్యక్రమం ఉద్దేశాలను వివరించారు. ఎరువుల డీలర్లు ఈ శిక్షణ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ఎంఏఓ తిరుపతిరెడ్డి, డీఈఎస్ఐ కార్యక్రమం ప్రెసిడెంట్ రాంచందర్‌రావు, కేవీకే మల్యాల డాక్టర్ సుహాసిని పాల్గొన్నారు. డీఏఈఎస్ఐ శిక్షణ పొందుతున్న ఎరువుల డీలర్లు కార్యక్రమంలో పాల్గొన్నారు.

...హన



ప్రొద్దుటూరు: బాలికలు, యువతుల్లో సోషల్ మీడియా వినియోగం, ఆన్‌లైన్ భద్రతపై చైతన్యం పెంచేందుకు పాఠశాలలు, కళాశాలల్లో ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు లోకాసమస్త హ్యూమన్ రైట్స్ ప్రొటెక్షన్ కౌన్సిల్ ప్రతినిధులు తెలిపారు. సంస్థ ఏపీ రాష్ట్ర చైర్మన్ జె. శ్రీనివాసులు ఆధ్వర్యంలో సభ్యులు త్రీ టౌన్ మహిళా ఎస్సై నాగకీర్తనను మర్యాదపూర్వకంగా కలిసి సన్మానించారు. అవగాహన కార్యక్రమాలకు ముఖ్య అతిథిగా హాజరై బాలికలకు సూచనలు అందించాలని కోరారు.

దీనిపై ఎస్సై సానుకూలంగా స్పందిస్తూ మహిళలు, బాలికల రక్షణకు సహకరిస్తానని హామీ ఇచ్చారు. పోలీస్ స్టేషన్ పరిధిలో అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడేవారిపై కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. కార్యక్రమంలో రాయలసీమ విభాగం వర్కింగ్ చైర్మన్ పి. సత్యనారాయణ, మహిళా విభాగం ప్రతినిధులు టి. రాధ, షేక్ ముబారక్, ఎగ్జిక్యూటివ్ సభ్యుడు ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

బ్రహ్మచారిణి అలంకారంలో దర్శనమిచ్చిన దుర్గమ్మ



వేంపల్లి సాయినగర్‌లోని శ్రీదుర్గాదేవి ఆలయంలో దసరా ఉత్సవాలు భక్తిశ్రద్ధలతో వైభవంగా కొనసాగుతున్నాయి. ఉత్సవాల్లో రెండో రోజు సోమవారం అమ్మవారు బ్రహ్మచారిణి దేవి అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. ఆలయ వ్యవస్థాపకుడు మాచిరెడ్డి రవికుమార్‌రెడ్డి ఆధ్వర్యంలో, అర్చకుడు శాకల్య విష్ణుశర్మ నేతృత్వంలో పంచామృత అభిషేకం, నివేదన, మంత్రపుష్పం, మహా మంగళహారతి నిర్వహించారు. అనంతరం ఉభయదారులను దుశ్శాలువాతో సత్కరించి, అమ్మవారి చీర అందజేసి వేదమంత్రాలతో ఆశీర్వదించారు. భక్తులకు తీర్థప్రసాదాలు పంపిణీ చేశారు. పది రోజుల ఉత్సవాల్లో భాగంగా శ్రీచక్రార్చన, సహస్రనామార్చన, కలశపూజ, జపహోమాలు నిర్వహిస్తున్నట్లు రవికుమార్‌రెడ్డి తెలిపారు. ఈ నెల 20న శమీ దర్శనం అనంతరం సాయంత్రం 4 గంటలకు మంగళవాయిద్యాలు, బాణసంచా నడుమ దుర్గమ్మ గ్రామోత్సవం నిర్వహించనున్నట్లు వెల్లడించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారి ఆశీస్సులు పొందాలని ఆలయ నిర్వాహకులు కోరారు.

పీ4 మోడల్‌లో బీసీ యువతకు ఉచిత సివిల్స్ శిక్షణ



అమరావతి: బీసీ నిరుద్యోగ యువతకు పీ4 మోడల్‌లో ఉచిత సివిల్స్ కోచింగ్ అందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం చర్యలు చేపట్టింది. బీసీ సంక్షేమ శాఖ మంత్రి ఎస్. సవిత సమక్షంలో డాక్టర్ లక్ష్మయ్య ఐఏఎస్ అకాడమీతో అధికారులు ఒప్పందం కుదుర్చుకున్నారు. అభ్యర్థులకు ఉచిత స్టడీ మెటీరియల్‌తో పాటు నిపుణులైన అధ్యాపకులతో శిక్షణ అందించనున్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు లక్ష్యానికి అనుగుణంగా బీసీ యువతను ఉన్నత పదవుల్లో నిలిపేందుకు ఈ కార్యక్రమం చేపట్టినట్లు మంత్రి తెలిపారు. గత రెండేళ్లలో 200 మందికి సివిల్స్ కోచింగ్ అందించామని, త్వరలో కొత్త శిక్షణ ప్రారంభిస్తామని వెల్లడించారు. అర్హత పరీక్షల్లో అత్యధిక మార్కులు సాధించిన 100 మందికి ఉచిత వసతితో శిక్షణ ఇవ్వనున్నారు. డీఎస్సీ, గ్రూప్ 1, ఎస్ఐ, కానిస్టేబుల్ పరీక్షలకు కూడా ఉచిత కోచింగ్ అందించనున్నారు. సివిల్స్ మెయిన్స్‌కు ఎంపికైన బీసీ అభ్యర్థులకు ఒక్కొక్కరికి రూ.2 లక్షల ఆర్థిక సాయం అందిస్తామని పీ4 ఫౌండేషన్ వైస్ చైర్మన్ కుటుంబరావు ప్రకటించారు.


కేసుల పరిష్కారంలో ఏపీ కమిషన్ కు జాతీయ గుర్తింపు



